**DISTRICT COMMON EXAMINATION BOARD**

**SUMMATIVE ASSESSMENT - I - 2015-16**

**SOCIAL STUDIES**

**(Telugu Medium)**

**( Marks : 100 )**

**Class : VIII ]** **[ Time : 2½ Hrs**

| Academic Standards | I | II | III | IV | V | VI | Total |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No. of Questions | 1-23 | 24 | 25, 26 | 27 | 28, 29 | 30 | 30 |
| Marks Allotted | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| Marks Achieved | | | | | | | |
| Grade | | | | | | | |

Name of the Student : .................................................. Roll No. ..........................

I. విషయావగాహన : (40 మార్కులు)

ఎ) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులివ్వండి. **2 x 10 = 20**

1. ప్రాచీన గ్రీకుల కాలం నాటికి, నేటికి పటాల వినియోగంలో తేడాలు వచ్చాయని భావిస్తున్నారా? పోలికలు, తేడాలను వివరించండి.
2. థర్మల్ విద్యుత్ మరియు సౌర విద్యుత్ – ఈ రెంటిలో దేనిని నీవు సమర్థిస్తావు? ఎందుకు?
3. 'స్వదేశీ' అంటే మీరు ఏం అర్థం చేసుకున్నారు? దానివల్ల ప్రభావితమైన ముఖ్య రంగాలు ఏమిటి?
4. భారత జాతీయ సైన్యం గురించి వివరించండి.

బి) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులివ్వండి. **2 x 5 = 10**

5. భారతదేశపు 6 ఋతువులు ఏమిటి?
6. ధృవ ప్రాంతము భూమధ్య రేఖా ప్రాంతము కంటే ఏ విధంగా భిన్నమైనది?
7. తెలంగాణ దొరలు, అవధ్ జమిందారుల మధ్య తేడాలు, పోలికలను తెలపండి.
8. ప్రస్తుతం పటాలను ఏయే ప్రయోజనాలకు వినియోగిస్తున్నారు?

సి) అన్ని ప్రశ్నలకు జవాబులివ్వండి. **5 x 1 = 5**

9. అట్లాసు అనగా నేమి?
10. సెల్సియస్ థర్మామీటర్ యొక్క ఉపయోగం ఏమిటి?

**[ Turn Over**

Prakasam

Generated by CamScanner from intsig.com

11. సూర్యుడు తూర్పుననే ఉదయించినట్లు కనిపిస్తాడు. ఎందుకు ?

12. రైత్వారీ పద్ధతి అనగా నేమి?

13. "చేయండి లేదా చావండి" అనే నినాదాన్ని నీవెలా అర్థం చేసుకున్నావు?

డి) సరైన జవాబును గుర్తించండి. 10 x ½ = 5

14. పటాలలో అడవులను ఈ రంగుతో సూచిస్తారు. ( ఎ )
ఎ) ముదురాకుపచ్చ బి) లేతాకుపచ్చ సి) గోధుమ డి) పసుపు

15. కాంటూరు రేఖలు ఈ ప్రదేశాలను కలుపుతాయి. ( ఎ )
ఎ) సమాన ఎత్తు గల బి) సమాన లోతు గల
సి) సమాన పొడవు గల డి) సమాన వెడల్పు గల

16. భూ ఉపరితలంపై శక్తికి మూల వనరు ( బి )
ఎ) బొగ్గు బి) సూర్యుడు సి) విద్యుత్తు డి) నీరు

17. కొన్ని సార్లు భూమికి దగ్గరగా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. దీనిని …………… అంటారు. ( బి )
ఎ) సౌరపుటము బి) విలోమనము సి) సౌరవికిరణము డి) ద్రవీభవనము

18. అర్ధరాత్రి సూర్యుడి దేశము ( బి )
ఎ) స్వీడన్ బి) నార్వే సి) రష్యా డి) జపాన్

19. విషువత్తు ( సి )
ఎ) ఫిబ్రవరి 21 బి) సెప్టెంబరు 21 సి) మార్చి 21 డి) మార్చి 23

20. అనేక నెలల పాటు వరుసగా పగళ్ళు, రాత్రులు ఉండే ప్రాంతము. ( సి )
ఎ) భూమధ్యరేఖా ప్రాంతము బి) ఎడారి ప్రాంతము
సి) ధృవ ప్రాంతము డి) పర్వత ప్రాంతము

21. ముక్‌లుక్‌లు అనగా ఎస్కిమోల యొక్క ( సి )
ఎ) చొక్కాలు బి) ప్యాంట్లు సి) బూట్లు డి) పడవలు

22. సర్ ఆర్థర్ కాటన్ ఈ నది మీద ఆనకట్ట నిర్మించారు. ( సి )
ఎ) కృష్ణా బి) పెన్నా సి) గోదావరి డి) గంగా

23. పాకిస్తాన్ దేశపు స్వాతంత్ర్య దినోత్సవం ( ) ( సి )
ఎ) ఆగష్టు 16 బి) ఆగష్టు 15 సి) ఆగష్టు 14 డి) ఆగష్టు 13

II. విషయాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం : (10 మార్కులు)

24. ఎ) మండు వేసవిలో మైదాన ప్రాంతాలలోని కొంతమంది ఎండల నుంచి తప్పించుకోవడానికి ఊటీ, సిమ్లా వంటి పర్వత ప్రాంత ప్రదేశాలకు వెళ్తుంటారు. ఎత్తుగా ఉండే పర్వతాలలో వేసవి నెలల్లో కూడా ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.

ప్ర : పైన ఇచ్చిన పేరాగ్రాఫును చదివి, వ్యాఖ్యానించండి.

(లేదా)

[ Contd. 3rd

Generated by CamScanner from intsig.com

బి) వలస పాలనలో భూస్వాములు వారి సొంత భూములలో రైతాంగంతో బలవంతంగా డబ్బులు ఇవ్వకుండా పని చేయించుకునేవాళ్ళు. దీనినే వెట్టి అంటారు. ఒకవేళ ఎవరైనా అందుకు నిరాకరిస్తే సైనికులతో బలప్రయోగం చేసేవాళ్ళు. రోడ్డు మీద వెళుతున్న వాళ్ళను కూడా సైనికులు పట్టుకొచ్చి జమిందారుల భూముల్లో వెట్టి చేయించేవాళ్ళు.

ప్ర : పైన ఇచ్చిన పేరాగ్రాఫును చదివి "వెట్టి అనేది పరమ దుర్మార్గమైనది" అన్న దాని మీద వ్యాఖ్యానించండి.

## III. సమాచార నైపుణ్యాలు : (15 మార్కులు)

**25. క్రింది సమాచారాన్ని పరిశీలించి, దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.** **5 x 2 = 10**

మాంసం, చేపలు, కొవ్వు పదార్థం అనేవి ఎస్కిమోల ఆహారంలో ప్రధానమైనవి. కూరగాయలు చాల అరుదు. వారు ఆహారాన్ని ఏ మాత్రం వృథా చేయరు. చేపలు, జంతువులు తగినంతగా దొరకనపుడు ఆకలితో, పస్తులతో ఉండటం వాళ్ళకు అలవాటైపోతుంది. వేసవిలో పట్టుకున్న చేపలు, జంతువులను పై మంచుపొర తొలగేంత వరకూ నేలను తవ్వి ఆ గుంటల్లో పూడ్చిపెట్టి పైన రాళ్ళు పెడతారు.

ఎ) ఎస్కిమోల ఆహారంలో ప్రధానంగా ఉండేవి ఏవి ?

బి) కూరగాయలు ధృవప్రాంతంలో అరుదు. ఎందువలన?

సి) ఎస్కిమోలు అస్సలు ఆహారాన్ని వృథా చేయరు. ఎందువలన?

డి) వేసవిలో దొరికిన ఆహారం మొత్తం తినేయకుండా కొంత నిల్వ చేసుకోవడానికి కారణం ఏమిటి?

ఇ) ఎస్కిమోలు మాంసము, చేపలను ఏ విధంగా నిల్వ చేస్తారు?

**26. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.** **5 × 1 = 5**

| రంగు | భూ ఆచ్ఛాదన / వినియోగం |
|---|---|
| గోధుమ | వ్యవసాయానికి అనువైన భూములు |
| ముదురు నీలం | మహాసముద్రాలు |
| పసుపుపచ్చ | పంటలు సాగవుతున్న ప్రాంతం |
| నలుపు | సరిహద్దులు |
| లేత ఊదా | గుట్టలు |

[ Turn Over

Prakasam

Generated by CamScanner from intsig.com

ఎ) వ్యవసాయానికి పనికివచ్చే భూములను ఏ రంగుతో సూచిస్తారు?

బి) నదులను ఏ రంగుతో సూచిస్తారు?

సి) పసుపుపచ్చ రంగుతో దేనిని సూచిస్తారు?

డి) లేత ఊదారంగుతో గుట్టలు, చిన్నచిన్న కొండలు సూచిస్తారు. మరి ముదురు ఊదారంగుతో వేనిని సూచిస్తారు?

ఇ) సరిహద్దులను ఏ రంగుతో సూచిస్తారు?

**IV. సమకాలీన / సామాజిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం : (10 మార్కులు)**

27. ఎ) పంటలు పండని సందర్భాలలో కరువు రాకుండా ప్రభుత్వం ఏ విధంగా సాయపడ గలుగుతుంది?

బి) పటాల యొక్క వివిధ రకాలు, ఉపయోగాల గురించి తెలుసుకోవడానికి ఏవైనా 5 ప్రశ్నలు తయారుచేయండి.

**V. పట నైపుణ్యాలు : (10 మార్కులు)**

28. **ఈ క్రింది ఇచ్చిన పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.** **5 × 2 = 10**

1) బంగాళాఖాతంలో గల దీవులేవి?

2) భారత పశ్చిమ తీరంలో గల రాష్ట్రములెన్ని?

3) ఆంధ్రప్రదేశ్‌తో సరిహద్దును పంచుకుంటున్న కొత్తగా ఏర్పడిన రాష్ట్రమేది?

4) విస్తీర్ణంలో భారతదేశపు అతిచిన్న రాష్ట్రమేది?

5) భారతదేశపు ఉత్తరాగ్రంలో గల రాష్ట్రమేది?



29. **భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.** **5**

1) గంజాం 2) అవధ్ 3) హైదరాబాద్

4) గోదావరి నది 5) కృష్ణా నది

**VI. ప్రశంస – సున్నితత్వము : (10 మార్కులు)**

30. ఎ) సౌరశక్తి యొక్క విస్తృత ఉపయోగాలను వర్ణించండి.

(లేదా)

బి) జలియన్ వాలాబాగ్ మారణకాండను గురించి చదివినప్పుడు ఎలాంటి అనుభూతికి మీరు లోనయ్యారు? వివరించండి.

Generated by CamScanner from intsig.com